

కాచిగూడ డివిజన్ చప్పల్‌బజార్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, మండప నిర్వాహకులు బండ సూరి, బండ గోపి, బండ వేణు తదితరులు



కాచిగూడ చప్పల్‌బజార్‌లో యంగ్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎంపీ అనిల్‌కుమర్‌యాదవ్, జీహెచ్‌ఎంపీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, బండ గోపి, సాయిబాబా, బండ సూరి, కిషోర్‌యాదవ్, రాకేష్‌యాదవ్, శ్రీకాంత్, అనురాగ్ తదితరులు



జెమిని కాలనీలో దుర్గామాతకు పూజలు నిర్వహించిన ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి లింగాల శ్రీకాంత్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఆర్.కల్పన యాదవ్



బాపూజీనగర్‌లో దుర్గామాతకు పూజలు చేసిన మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, ముషీరాబాద్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండం శ్రీనివాస్ యాదవ్ తదితరులు



నల్లకుంటలోని సత్యానగర్ బస్తీ కమిటీ ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారికి పూజలు చేసిన రాష్ట్ర ఫిషరింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, నిర్వాహకులు పశతరి ప్రవీణ్, తాలుకా రాజేష్, ప్రవీణ్, వెంకట్, వాయుస్‌సాయి, రవి తదితరులు

ఘనంగా దుర్గామాతకు పూజలు

లలితాదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం ● పూజలు చేసిన ఎమ్మెల్యే కాలేరు, ఎంపీ అనిల్, కార్పొరేటర్లు, పలువురు ప్రముఖులు

అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వివిధ దేవాలయాల్లో, మండపాల్లో కొలువైన దుర్గామాతకు సోమవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎంపీ అనిల్ కుమార్‌యాదవ్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొటేర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఆలయ నిర్వాహకులు, పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పూజలు చేశారు. ప్రలు ప్రాంతాల్లో అన్నదానాలు చేశారు. లలితాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

- అంబర్‌పేట/ముషీరాబాద్ జోన బృందం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి)

దేవీ నవరాత్రి ఉత్సవాలకు బండి సంజయ్‌కు ఆహ్వానం

ముషీరాబాద్: ముషీరాబాద్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జమాల్‌పురి నందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద ఈనెల 9న నిర్వహించే మాతాజాగరన్ కార్యక్రమానికి కేంద్రమంత్రి బండిసంజయ్‌ని ఆహ్వానించారు. సోమవారం ఆహ్వాన పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా జమాల్‌పురి నందు మాట్లాడుతూ.. ప్రతియేటా పెద్ద ఎత్తున నిర్వహించే దుర్గామాత ఉత్సవాలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు ఆయూష్, నాయకులు రాజు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఆహ్వాన పత్రం అందజేస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జమాల్‌పురి నందు తదితరులు



నల్లకుంటలో వింగ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎం.మధుసూదన్‌యాదవ్ ప్రారంభించగా నిర్వాహకులు బి.శ్రీశైలంయాదవ్, బి.బద్రీనాథ్ యాదవ్, వరుణ్‌యాదవ్, వైభవ్‌యాదవ్, ఆదిత్యయాదవ్, బబ్లూ, అభిషేక్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



లలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్న లోయర్ ట్యాంక్‌బండ్ కనకాల కట్టమైసమ్మ అమ్మవారు



జైస్వాల్‌గార్డెన్ కాలనీలోని శ్రీమైసమ్మ దేవాలయంలో అమ్మవారు శ్రీలలితాదేవి అలంకారంలో దర్శనం



విక్టోరియా ప్లేగ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి పూజలు చేసిన గంగపుత్ర సంఘం రాష్ట్ర నాయకుడు పూస నర్సింహను సత్కరించిన నిర్వాహకులు గులాబ్ శ్రీనివాస్ తదితరులు



బాగ్‌అంబర్‌పేటలో జరిగిన అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి తదితరులు



ముషీరాబాద్‌లోని శివాలయం చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాతకు పూజలు చేసిన సెంట్రల్ జోన్ ఏసీపీ రమేష్ కుమార్, సీఐ రాంబాబు తదితరులు

9న కిషన్‌రెడ్డి సారథ్యంలో బతుకమ్మ వేడుకలు

- బీజేపీ సెంట్రల్ జిల్లా కోశాధికారి సూర్యప్రకాష్‌సింగ్



బర్కత్‌పుర, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను ఈనెల 9న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్నట్లు బీజేపీ సెంట్రల్ జిల్లా కోశాధికారి ఏ.సూర్యప్రకాష్‌సింగ్ తెలిపారు. సోమవారం బర్కత్‌పురలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం సాయంత్రం 5 గంటలకు అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో ఈ బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు డివిజన్ల నుంచి విద్యార్థినులు, యువతులు, మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చుకుని భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ వేడుకల్లో జి.కిషన్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి కావ్యకిషన్‌రెడ్డి, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, కార్పొరేటర్లు కన్నె ఉమాదేవి, వై.అమృతతో పాటు బీజేపీ మహిళామోర్చా కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు.



మున్నూరుకాపు బతుకమ్మ వేడుకల్లో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

బీసీ కులగణనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

బర్కత్‌పుర, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): బీసీ కులగణనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ స్పష్టం చేశారు. సోమవారం కాచిగూడ మున్నూరుకాపు ప్రాంగణంలో మున్నూరుకాపు మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు నిరంజన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ప్రతీకగా నిలిచాయని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతికకార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మున్నూరుకాపు విద్యార్థి వసతిగృహం ట్రస్టుబోర్డుసభ్యులు సిద్ధయ్య, బాలకిషన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, కార్పొరేటర్ కొంతం దీపిక, మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి మంగళారపు లక్ష్మణ్, మహిళావిభాగం అధ్యక్షురాలు ఆత్మకూరి ప్రీత, స్వర్ణ సునీత పాల్గొన్నారు.



బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న ఆప్ మహిళలు, నేతలు

ఆప్ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ

కవాడిగూడ. అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆమ్‌ఆద్మీపార్టీ(ఆప్) మహిళా విభాగం ఆధ్వర్యంలో దోమలగూడ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బతుమకమ్మ వేడుకలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆప్ మహిళా విభాగం మహిళా అధ్యక్షురాలు హేమ జిల్లోజు, ప్రధానకార్యదర్శి నర్సింగ్ యమునాగౌడ్, ఆప్ డాక్టర్స్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్య, నేతలు సుధారాణి, అఫసా సలాం, ఫర్ హత్‌ఉన్నిసా, మౌనిక, తదితరులు బతుకమ్మ ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను ట్యాంక్‌బండ్‌లోని బతుకమ్మ ఘాట్‌లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, కోర్‌కమిటీ సభ్యులు బుర్రా రాముగౌడ్, నేతలు అబ్దుల్, సాదిక్, ఖలీంబాబా, విజయ్‌మల్లంగి, శివాజీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ చైర్మన్ ఎవరో?

చిక్కడపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎవరిని నియమిస్తారోనని పలువరు చర్చించుకుంటున్నారు. ఈ పదవి కోసం పలువురు కాంగ్రెస్ నాయకులు, విద్యారంగప్రముఖులు పోటీపడుతున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలోని 13 జిల్లా గ్రంథాలయాలకు చైర్మన్‌లను ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. రాజధాని అయిన హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎవరిని నియమిస్తారోనని అందరూ ఎదురుచూస్తున్నారు.

హనుమాన్ ఆలయ జేఏకు ఈవోగా ప్రమోషన్



రాజన్

చిక్కడపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీఆంజనేయస్వామి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్(జేఏ)గా పనిచేస్తున్న జి.రాజన్‌కు ఈవోగా ప్రమోషన్ లభించింది. రాజన్‌ను మలకోపేట శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం ఈవోగా పదోన్నతి కల్పిస్తూ శనివారం రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయనకు చిక్కడపల్లి హనుమాన్ ఆలయం నుంచి రిలీవ్ ఆర్డర్స్ ఈవో మాచర్ల దేవనాధం ఇచ్చారు.

రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్‌కు సన్మానం

చిక్కడపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): రైతుసంక్షేమానికి, వ్యవసాయరంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి పేర్కొన్నారు. కమిషన్ చైర్మన్‌గా నియమితులైన కోదండరెడ్డిని సోమవారం రాష్ట్ర మహిళాకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి డా.ఎస్తేర్‌రాణి సన్మానించారు.

ట్యాంక్‌బండ్‌పై వడ్డెఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వడ్డెరుల ఐకాన్, ఆదర్శనీయుడు వడ్డె ఓబన్న విగ్రహం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని వడ్డెర ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ, వైస్‌చైర్మన్ ఎత్తరి అంతయ్య కోరారు. ఈ సందర్భంగా ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్‌ను సోమవారం కలిసి విజ్ఞప్తి చేశారు.

ఇజ్రాయెల్ దాడులను నిరసిస్తూ వామపక్ష పార్టీల ధర్నా

చిక్కడపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పాలస్తీనా గాజాలో ఇజ్రాయెల్ ఊచకోతను నిరసిస్తూ వివిధ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసీక్రాస్‌రోడ్‌లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఎం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాస్‌లైన్, న్యూడెక్రసీ, లిబరేషన్, ఆర్‌ఎస్‌పీ, ఎస్‌యూసీఐ తదితర పార్టీల ప్రతినిధులు డీజీ.నరసింహారావు, ఎం.శ్రీనివాస్, సాధినేని వెంకటేశ్వరరావు, చలపతిరావు, వి.సంధ్య, మామిండ్ల రమేష్‌రాజు, బాస్కరరాజు, ఝాన్సీ, అనురాధ, అరుణక్క, విఎన్‌బోస్, స్వరూప, జానకిరాములు, మురహరి తదితరులు నిరసన ప్రకటించారు.

'చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం' ప్రమాణ స్వీకారం

రాంనగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం చిక్కడపల్లిలోని సంఘం కార్యాలయంలో జరిగింది. సంఘం మాజీ అధ్యక్షుడు సింగార రమేష్, అంతర్జాతీయ వైశ్య సమాఖ్య తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలా శ్రీధర్ ప్రమాణస్వీకారం చేయించారు.

ఉర్దూ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

కవాడిగూడ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఉర్దూ ఉపాధ్యాయ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఇందిరాపార్కు వద్ద ఆందోళన నిర్వహించింది. ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన ధర్నాలో ఆర్గనైజేషన్ ప్రతినిధులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో అబ్దుల్‌మోయిస్, మహ్మద్ ఫైజల్‌ఖాన్, అబ్దుల్ తాజ్, ఊర్దూ ట్రైన్డ్ అభ్యర్థులు పాల్గొన్నారు.

రెండు రైళ్లలో చైన్‌స్నాచింగ్

బర్కత్‌పుర, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన ఇద్దరు రైలు ప్రయాణికురాళ్ల మెడలోని బంగారు ఆభరణాలను వేర్వేరే సంఘటనల్లో దొంగలు లాక్కొని పారిపోయారు. నెల్లూరుకు చెందిన పద్మావతి(35) కుటుంబ సభ్యులతో కలిసి షిరిడీ వెళ్లి తిరుగు ప్రయాణంలో నాగోర్ సోల్‌లో అజంతా ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కారు. ఉమ్రీ రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని దొంగ ఆమె మెడలోని 4 తులాల బంగారు చైన్‌ను లాక్కెళ్లాడు. మరో సంఘటనలో వెస్ట్‌మారేడ్‌పల్లికి చెందిన సోలిని చావన్(37) ఉజ్జయినీలో ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కింది. ఉమ్రీ రైల్వే స్టేషన్ వద్ద రైలు స్లోగా వెళ్తుండడంతో దొంగ ఆమె మెడలోని 7 గ్రాముల బంగారు గొలుసును చోరీ చేశాడు. బాధితులు సోమవారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసులను నాందేడ్ రైల్వేపీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు.

తెలుగు రాష్ట్రాల్లో ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: సీఐటీయూ

కవాడిగూడ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): తెలుగురాష్ట్రాలలో ఆర్టీసీ కార్మికుల సమస్యల వెంటనే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి ఆర్ కరుమలయన్ డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఏపీ, తెలంగాణ రాష్ట్ర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను, డిమాండ్‌లను పరిష్కంచాలని ఆర్టీసీకార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.కరుమలయన్ మాట్లాడుతూ.. కార్మికులంతా ఐకమత్యంగా ఉద్యమించి డిమాండ్లను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పి.భూపాల్, ఎస్‌డబ్ల్యూఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వీఎస్‌రావు, నాయకులు అయ్యపరెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'ధన్వంతరి' ఆస్తులను విక్రయించి బాధితులకు సొమ్ము చెల్లించాలి : ఫోరం

బర్కత్‌పుర, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): అమాయకులను మోసం చేసిన ధన్వంతరి ఫౌండేషన్ ఆస్తులను విక్రయించి బాధితులకు సొమ్ము చెల్లించాలని బాధితుల ఫోరం కన్వీనర్ గిరిప్రసాద్‌శర్మ డిమాండ్ చేశారు. ధన్వంతరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కమలాకరశర్మ రూ.1500 కోట్ల మేర బాధితులను మోసగించారని ఆరోపించారు. కాచిగూడలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులతో కలిసి ఆయన మాట్లాడారు. కమలాకరశర్మ సీసీఎస్‌కు వెళ్లి తన ఆస్తులు అమ్మి బాధితులకు న్యాయం చేస్తానని ఎన్‌ఓసీ ఇవ్వాలని లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు. బెంగళూరు చాముండి అగ్రహారంలో భూములను విక్రయించి రూ.26 కోట్లను రికవరీ చేసిన సీసీఎస్ డీసీపీ శ్వేత, ఏసీపీ ఆదినారాయణలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన ఆస్తులను అమ్మి బాధితులకు న్యాయంచేయాలని, నగర పోలీసు కమిషనర్ చొరవచూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జీవో 108ను రద్దు చేసి బీఈడీ అభ్యర్థులను ఎస్‌ఏలుగా రిక్రూట్‌చేయాలి : ఆర్.కృష్ణయ్య

రాంనగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జీవో నెంబర్ 108ను రద్దు చేసి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని స్కూల్ అసిస్టెంట్ పోస్టులను బీఈడీ చేసిన వారితో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేయాలని మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన బీఈడీ అభ్యర్థుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేస్తోందన్నారు. విద్యాశాఖ అధికారులు సీఎంను తప్పుదోవ పట్టిస్తూ స్కూల్ అసిస్టెంట్ల నియామకాలను జరుపుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజి, నాయకులు బాలస్వామి, సరస్వతి, లాలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య

సభ్యత్వ నమోదుతో బీజేపీ బలోపేతం

- కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్

ముషీరాబాద్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీజేపీ బలోపేతం, భవిష్యత్‌లో రాష్ట్రంలో అధికారంలోకి రావాలనే ఆకాంక్షతో పార్టీ అగ్రనాయకుల ఆదేశాల ప్రకారం.. సభ్యత్వ నమోదును కొనసాగిస్తున్నామని ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్ అన్నారు. సోమవారం ముషీరాబాద్ డివిజన్‌లోని అజార్‌గల్లీలో బీజేపీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కార్పొరేటర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ బీజేపీ కన్వీనర్ రమేష్‌రాం, జాయింట్ కన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్, బీజేపీ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బద్రినారాయణ, కంచికుమార్ ముదిరాజ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సత్యనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● చిక్కడపల్లి: దేశాభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని పార్టీ రాష్ట్ర నాయకుడు గాదె శ్రీనివాస్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లో సోమవారం పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు. బీజేపీ నేతలు రత్నసాయిచంద్, దోనేటి సత్యం, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● కవాడిగూడ: కవాడిగూడ డివిజన్ దోమలగూడ గగన్‌మహల్‌లో చేపట్టిన సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు. బీజేపీ నేతలు ఓబీసీమోర్చా నేతలు వెంకట్‌చారి, సాయిప్రకాష్, ఓంప్రకాష్, విశ్వరాజ్ పాల్గొన్నారు.



అజార్‌గల్లీలోసభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుప్రియానవీన్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటేశ్వర్లు

సగరులను బీసీ 'ఏ'లోకి మార్చేందుకు కృషి

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య

రాంనగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడిన సగరులను బీసీ డీ గ్రూప్ నుంచి ఏ గ్రూప్‌లోకి మార్చే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషిచేస్తానని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య పేర్కొన్నారు. సగరులు అన్ని రంగాలలో రాణిస్తూ రాజ్యాంగపరంగా రావాల్సిన హక్కులను సంఘటితంగా పోరాడి సాధించుకోవాలని సూచించారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో 350 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజయ్యతోపాటు బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంటేశం, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హాజరై ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి, సాగర సగర తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి ప్రతిభా పురస్కారం అందజేస్తున్న రాజయ్య, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

అంబర్‌పేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాల ప్రాముఖ్యతను తగ్గిస్తూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.లక్ష్మణ్‌రావు, ప్రధానకార్యదర్శి చేగోని రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, గ్రంథాలయాల అభివృద్ధికి ఆయన సహకరించాలని, అలాకాకుండా గ్రంథాలయాలలో పని ఉండదనేవిధంగా మాట్లాడడం సహేతుకం కాదని అన్నారు. గ్రంథాలయాలు సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుతం పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు గ్రంథాలయాలు చేస్తున్న సేవలను గుర్తించాలన్నారు. ఓ ప్రజాప్రతినిధిగా ఉన్న మీరు గ్రంథాలయాలను చిన్నచూపు చూడడం తగదన్నారు.

కార్మిక కమిషనరేట్ ఎదుట సేల్స్ రిప్స్ ధర్నా

చిక్కడపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): నాలుగు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను కేంద్రం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్స్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం తెలంగాణ కార్మిక కమిషనరేట్ ఎదట తెలంగాణ మెడికల్, సేల్స్ రిప్స్ యూనియన్ ప్రతినిధులు ధర్నా నిర్వహించారు. యూనియన్ సంయుక్తప్రధాన కార్యదర్శి ఎ.నాగేశ్వరరావు మాట్లాడుతూ మెడికల్, సేల్స్‌రిప్స్‌కు చట్టబద్ధమైన పని పద్ధతులు కల్పించాలని, చట్టాలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలను తక్షణం శిక్షించాలని, కేంద్రం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్మికశాఖ అదనపు కమిషనర్ డా.గంగాధర్‌కు వినతిపత్రం సమర్పించారు. సీఐటీయూ కార్యదర్శి కరిమలన్, వెంకటేష్, సునీల్‌కుమార్, భానుకిరణ్, రాజుభట్ పాల్గొన్నారు.

ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల సంక్షేమానికి కృషిచేయాలి

చిక్కడపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు, సింగరేణి కార్మికులకు, ఆర్టీసీ ఉద్యోగులకు దసరా సందర్భంగా బోనస్ ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికులను విస్మరించడం విడ్డూరమని బీఎంఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లూరి రవిశంకర్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని బీఎంఎస్ రాష్ట్ర కార్యాలయం తిలక్‌భవన్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను దసరా కానుకగా వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

దేవాలయ షాప్ లీజుకోసం ఓపెన్ టెండర్

చిక్కడపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లిలోని ప్రముఖ వేంకటేశ్వరస్వామి దేవాలయ షాప్‌లీజు కోసం ఓపెన్ టెండర్ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కురుమ రామాంజనేయులు తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన ఆలయం వద్ద మాట్లాడారు. ఈనెల 23న 1-8-497/4 షాప్‌నకు సంబంధించిన లీజు, దేవస్థానానికి అవసరమైన వస్తువుల సరఫరాకు సంబంధించి ఓపెన్ టెండర్ ఉంటుందని వివరించారు.

డాక్టర్ అనూహ్యారెడ్డికి బిజినెస్ మావెరిక్ అవార్డు

బర్కత్‌పుర, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): లండన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 55వ అంతర్జాతీయ సదస్సులో నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారి డాక్టర్ జి.అనూహ్యారెడ్డికి ప్రతిష్ఠాత్మకమైన బిజినెస్ మావెరిక్ అవార్డు వచ్చింది. ఆక్స్‌ఫర్డ్ లార్డ్ మేయర్ మైక్ రోలి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు డాక్టర్ జి.అనూహ్యారెడ్డి తెలిపారు.



బిజినెస్ మావెరిక్ అవార్డును అందుకుంటున్న డాక్టర్ అనూహ్యారెడ్డి

బస్తీ దవాఖానాను సందర్శించిన కార్పొరేటర్

అంబర్‌పేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ సోమవారం పటేల్‌నగర్‌లోని బస్తీ దవాఖానాను సందర్శించారు. ఆస్పత్రికి వచ్చిన వారికి అందుతున్న వైద్య సౌకర్యాల గురించి రోగులను ఆయన అడిగి తెలుసుకున్నారు. రోగులకు అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని ఆయన వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు లవంగు ఆంజనేయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.